ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది:09.04.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2025-26 సీజన్ లో బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని 20 ఎల్.ఎం.టి లకు పెంచాలని కోరుతూ కేంద్రానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు.
2. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లను సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈరోజు సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.
3. జగిత్యాల జిల్లాలో పర్యటించిన మాజీ మంత్రి కె. తారక రామారావు ఇటీవల కాంగ్రెస్ కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం దక్కడం తనకు ఆనందంగా ఉందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.
4. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అంతర్గత విబేదాల కారణంగా రాష్ట్రంలోని ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఇందుకు ప్రత్యామ్నాయం బీజేపీ ఒక్కటేనని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.

-------------------------

**UTTAM**

తెలంగాణ వరి ఉత్పత్తి సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం తన సేకరణ విధానాల్లో మార్పులు చేయాలని కోరుతూ కేంద్ర ఆహార శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. ముడిబియ్యం లక్ష్యాన్ని తగ్గించి, బదులుగా 5 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్‌ను కేటాయించాలని కోరారు. 2024-25 రబీ డెలివరీల కోసం మరో 60 రోజుల గడువు

ఇవ్వాలని కోరారు. రాష్ట్ర గింజల స్వభావం ఉత్పత్తి సామర్థ్యానికి అనుగుణంగా, 2025-26 సీజన్ కోసం బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని 20 ఎల్.ఎం.టి (LMT) పెంచాలని ప్రతిపాదించారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (CMR) లక్ష్యాలను కేంద్రం తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై నిల్వ ఖర్చులు, వడ్డీ భారం అధికంగా పడుతోందని మంత్రి లేఖలో వివరించారు.

**డెస్క్**

----------------------------------

**CS**

ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గోదావరి పుష్కరాల సన్నాహకాలను సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. నిజామాబాద్‌లోని కందకుర్తి నుండి భద్రాచలం వరకు నది ప్రవహించే ఎనిమిది జిల్లాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, పుష్కరాల పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను కేబినెట్ ఉపసంఘానికి సమర్పించాలని సి.ఎస్. సూచించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, అందుకు తగ్గట్టుగా పటిష్టమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన చెప్పారు.

**డెస్క్**

---------------------------------

**కేటీఆర్**

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టిందని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు విమర్శించారు. జగిత్యాల జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్ నాయకత్వంలో పని చేసే

అవకాశం దక్కడం తనకు ఆనందంగా ఉందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...

**<u>బైట్ – కేటీఆర్</u>**

**పీటీసీ - జగిత్యాల**

----------------------------

**PONNAM**

తమ ప్రభుత్వం దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మకమైన 99 రోజుల "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన "సమత కిచెన్" ను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతో కలిసి ఆయన ప్రారంభించారు.

**డెస్క్**

------------------------

**MAHESH**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన విమర్శలు సరికాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికైన ఎమ్మెల్యేలందరి సమిష్టి నిర్ణయం మేరకే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని గుర్తు చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒకటేనని, భవిష్యత్తులో ఆ రెండు పార్టీలు విలీనం కావడం ఖాయమని అన్నారు.

**డెస్క్**

-------------------------------

**దామోదర్ రాజనర్సింహ**

చంచల్‌గూడ జైలులో మూడు రోజుల వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా హెచ్ఐవీ అవేర్‌నెస్, స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**పీటీసీ – హైదరాబాద్**

--------------------------

**DHARMAPURI**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శులు చేశారు. ఈ రోజు నిజామాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవితల మధ్య రహస్య ఒప్పందం ఉందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కవిత రాజకీయ కార్యకలాపాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని అన్నారు. బీసీ సామాజిక వర్గాల పూర్తి మద్దతుతో తెలంగాణలో బీజేపీ పుంజుకుంటోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**డెస్క్**

------------------------------------

**HARISH**

ప్రభుత్వం బహిరంగ సభకు అనుమతి నిరాకరించడంతో మాజీ మంత్రి హరీష్ రావు హైకోర్టును ఆశ్రయించిన అనంతరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు రిజర్వాయర్ల బాధితులకు మద్దతుగా వనపర్తి జిల్లాలో పర్యటించారు. పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాఘువ కన్స్టక్షన్స్ ద్వారా భారీ ఎత్తున అవినీతి జరుగుతోందని హరీష్ రావు ఆరోపించారు.

**పీటీసీ - వనపర్తి**

-------------------------

**అంబేద్కర్ జయంతి సెలవు**

ఈ నెల 14వ తేదీన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న పరిశ్రమలతో సహా అన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సెలవు ప్రకటిస్తూ సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు పెన్షన్ల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

**MSV**

---------------------------

**డీకే అరుణ**

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వారి ద్వారానే వికసిత్  భారత్ లక్ష్యం సాధ్యమవుతుందని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మేరా భారత్ వికసిత్ భారత్-2047" సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**పీటీసీ – మహబూబ్ నగర్**

-------------------------------

**కడియం శ్రీహరి**

నెల్లుట్ల గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత తనదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి  హామీ ఇచ్చారు. జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి  ముఖ్య అతిథిగా హాజరై కొనుగోలు కేంద్రాన్ని, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని, 16లక్షలతో  నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు.

**పీటీసీ - జనగామ**

-----------------------------

**సోలార్ ప్లాంట్**

జనగామ జిల్లా రఘునాథ పల్లి మండలం అశ్వారావుపల్లిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఏర్పాటుకు కేటాయించిన భూమి పరిస్థితిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

**పీటీసీ - జనగామ**

-------------------------------------

**భద్రాద్రి కొత్తగూడెం**

బాలల హక్కులపై ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బాలల హక్కుల కమిషనర్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు.

**పీటీసీ - భద్రాద్రి కొత్తగూడెం**

-------------------------

**ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ అధ్యక్షతన ఈరోజు కొత్తగూడెం పాత డిపో నుండి ప్రారంభమై రైల్వే స్టేషన్ వరకు హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన ర్యాలీని నిర్వహించారు.

**పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం**

--------------------------

**రాజన్న సిరిసిల్ల**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగ నిర్ధారణ పరీక్షలు, మెరుగైన వైద్య సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్

సూచించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-----------------------------

**పెద్దపల్లి**

గ్యాస్ సరఫరా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తూ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. ఈరోజు గ్యాస్ సరఫరా అంశంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**పీటీసీ – పెద్దపల్లి**

----------------------------

**యాదాద్రి భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌల్ల రామరంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవాలని సూచించారు.

**పీటీసీ – యాదాద్రి భువనగిరి**

------------------------------

**YADADRI:** Thungathurthi MLA Mandula Samelu inaugurated the IKP grain procurement center at Choilla Ramaram in Yadadri Bhuvanagiri district today. During the event, he emphasized the government's commitment to ensuring fair prices for farmers and urged them to sell their produce directly through these centers rather than relying on middlemen. He instructed officials to maintain transparency and speed throughout the procurement process while ensuring accurate weighing and moisture checks. Furthermore, he directed authorities to provide necessary facilities at the center to prevent farmer grievances, noting that such initiatives significantly boost agricultural income through government support. **PTC/YB 10**

**PEDDAPALLI:** Peddapalli Collector Koya Sree Harsha formed a district-level committee to monitor gas supply and ensure uninterrupted distribution through coordinated efforts. During a review meeting today, he urged officials to implement proactive measures and strengthen grievance redressal systems for the public. Regarding infrastructure, he noted that 20 kilometers of the 50-kilometer Ramagundam-Karimnagar pipeline are complete. The committee's primary responsibility is to accelerate the remaining 30 kilometers by resolving hurdles like permit delays, road repair charges, and restricted working hours. These efforts aim to streamline project completion and guarantee a steady gas supply for the region. **PTC/PP 10**

**DAMODAR:** State Health Minister Damodar Raja Narasimha inaugurated a three-day medical camp at Chanchalguda Jail today, emphasizing the government's commitment to providing quality healthcare to every citizen. As part of Health Week, he announced that HIV awareness and screening camps are being conducted state wide. Notably, the Minister declared that specialized health camps will now be held in prisons every three months to prioritize inmate welfare. He highlighted that coordination between the Health and Prison departments will ensure continuous diagnostic services. Furthermore, he commended officials for transforming Telangana prisons into ashram-like reform centers focused on well-being**. PTC/HYD 10**



**SIRCILLA: Rajanna Sircilla District Collector Garima Agrawal flagged off an AIDS awareness rally from the Government General Hospital to Bathukamma Ghat today. During the event, she directed officials to conduct diagnostic tests and provide superior healthcare services across all government hospitals as part of**

the Praja Palana - Pragathi Pranala initiative. She emphasized the importance of widespread awareness and screening at all primary and urban health centers. Additionally, the Collector highlighted the availability of quality medicines for AIDS patients and special medical services for transgenders, while advising officials to refer critical cases to bigger hospitals for advanced treatment.PTC/RS 9

**MAHABUBNAGAR:** Mahabubnagar MP D.K. Aruna addressed the "Mera Bharat Viksit Bharat-2047" seminar at Palamuru University today, highlighting that the nation's future lies in the hands of its youth. She urged students to prioritize community service and leadership development to achieve the goal of a developed India by 2047. The MP emphasized that while several nations struggle with the aftermath of war, India continues to progress rapidly. She encouraged young people to channel their intelligence toward national growth, noting that their active participation is essential for transforming the country into a global leader over the next two decades.(Byte : DK Aruna) PTC/MBBN 9

**KADIYAM:** Station Ghanpur MLA Kadiyam Srihari inaugurated the district's first grain procurement center under IKP at Nellutla village today. During his visit, he also launched a newly constructed Indiramma house and a CC road built at a cost of 16 lakh rupees. He distributed Chief Minister Relief Fund checks worth 5.08 lakh rupees to beneficiaries and interacted with local residents, pledging to develop Nellutla into a model village. The MLA announced that all procurement centers in the constituency would be managed by IKP, offering support prices of 2,360 rupees for coarse varieties and 2,380 rupees for fine varieties. He further assured the establishment of a sewage treatment plant to protect the village tank from drainage water. PTC/JGN 9

-
-
-
-



**CHILD RIGHTS:** Child Rights Commissioner Kothakota Seetha Dayakar Reddy chaired a review meeting at the Bhadradri Kothagudem Collectorate, emphasizing that parental awareness is key to societal change. She urged officials to tackle drug abuse, child marriage, and illegal gender testing in tribal areas while improving sanitation. Stressing interstate coordination for migrant

**laborers' children, she promised immediate action on reported issues. Collector Ankit, SP Rohit Raj, and other district officials attended to discuss these critical welfare measures.PTC/BKGM 8**

**PRAGATHI: As part of the Praja Palana – Pragathi Pranala program, DM&HO Dr. Tukaram Rathod led an HIV/AIDS awareness rally from Kothagudem Old Depot to the railway station. He urged citizens to undergo voluntary testing, especially before marriage, noting that free screening is available at all government health facilities. He highlighted initiatives like essay competitions for nursing students, Maitri clinics for transgenders at the GGH, and ongoing health screenings in district prisons.PTC/BKGM 7**

**SOLAR POWER: Jangaon District Collector Sandeep Kumar Jha inspected the proposed solar power plant site at Ashwaraopalli in Raghunathapalli mandal today. He directed officials to immediately clear the land and commence construction without delay to promote eco-friendly energy production. Emphasizing the project's role in regional development, the Collector reviewed site conditions alongside RDO Gopiram, DRDA Vasantha, and REDCO officials. This initiative marks a significant step toward sustainable power generation within the district. PTC/JGN 7**

**MAHESH: TPCC President Mahesh Kumar Goud addressed the media at Gandhi Bhavan today, stating that senior leader Jeevan Reddy's criticisms of Chief Minister Revanth Reddy following his resignation were inappropriate, especially since the Chief Minister was the collective choice of the elected MLAs. He asserted that BRS and BJP are fundamentally aligned and predicted their eventual merger. Regarding allegations against Minister Ponguleti, Goud challenged Harish Rao to provide concrete evidence to facilitate a formal discussion. Furthermore, he expressed strong opposition to the current approach to constituency delimitation, arguing that a population-based model would unfairly disadvantage South India. He emphasized that the party remains committed to preventing such regional injustice and protecting the political interests of the southern states. DESK 11**



**DHARMAPURI: Nizamabad MP Dharmapuri Arvind launched a scathing attack on Congress and BRS during a press conference on Today, alleging a secret pact between Chief Minister Revanth Reddy and MLC Kavitha. He claimed the Chief Minister is sponsoring Kavitha's political activities while asserting that BJP is**

gaining significant momentum in Telangana with the full support of the BC communities. Arvind also directed sharp criticism at Jagtial MLA Dr. Sanjay, labeling him a disruptive force who previously forced Dr. Shravani out of BRS and is now causing distress for senior leader Jeevan Reddy in Congress. Predicting that Sanjay will eventually return to BRS, Arvind noted that citizens are increasingly frustrated with such internal party conflicts and are viewing the BJP as the only viable alternative. DESK 11

**PONNAM:** Transport and BC Welfare Minister Ponnam Prabhakar highlighted the state government's commitment to the welfare of persons with disabilities, the elderly, and the transgender community. As part of the prestigious 99-day Praja Palana – Pragathi Pranala initiative, the Minister inaugurated "Samatha Kitchen" at the Collectorate alongside MP Anil Kumar Yadav, MLA Danam Nagender, and District Collector Hari Chandana Dasari. He stated that the government views the advancement of all communities as integral to state progress, with the kitchen specifically designed to provide sustainable livelihood opportunities for marginalized groups. By integrating these vulnerable populations into economic activities, the government aims to provide financial empowerment and ensure comprehensive societal development through inclusive initiatives supported by organizations like Nirman. DESK 12

**ELECTION:** Assam, Kerala, and Puducherry witnessed high voter turnout in the assembly elections, with polling percentages reaching 75.91%, 62.71%, and 72.40% respectively by 3 PM. Prime Minister Narendra Modi urged citizens, particularly youth and women, to vote in record numbers to strengthen the democratic festival. In Kerala, a significant number of elderly citizens and film icons like Mohanlal, Mammootty, and Prithviraj Sukumaran exercised their franchise. While Chief Minister Pinarayi Vijayan cast his vote in Kannur, Congress leader K.C. Venugopal predicted a sweeping victory for the UDF, alleging public dissatisfaction with the LDF government and raising concerns over the Sabarimala gold theft case. The Election Commission encouraged all eligible voters to follow the lead of the elderly and participate actively. NSD 11



**CS:** State Chief Secretary K. Ramakrishna Rao chaired a high-level meeting at the Secretariat to review preparations for the upcoming Godavari Pushkaralu. He instructed officials to ensure comprehensive arrangements so that devotees face no inconveniences across the eight districts through which the river flows,

**from Kandakurthi in Nizamabad to Bhadrachalam. Following the Chief Minister's directives, the Chief Secretary asked for detailed proposals to be submitted to the Cabinet Sub-Committee. He emphasized the need for substantial infrastructure given the massive expected turnout and directed the appointed committee of ENC and Chief Engineers to immediately inspect and finalize the proposed works. Key officials, including Endowments Principal Secretary Shailaja Ramaiyer and Commissioner Hanumantha Rao, attended the session to coordinate efforts for this major religious event. DESK 12**

**UTTAM : Minister for Irrigation and Civil Supplies N. Uttam Kumar Reddy has submitted urgent demands to the Union Government to address the gap between Telangana's rising paddy production and central procurement targets. In a letter to Union Food Minister Prahlad Joshi, he requested the reallocation of 5 LMT of boiled rice by reducing the raw rice target and sought a 60-day extension for 2024-25 Rabi deliveries. Additionally, he proposed increasing the boiled rice target by 20 LMT for the 2025-26 season to better reflect the state's grain characteristics and production capacity. The Minister highlighted that the current central policy of reducing custom milled rice targets has burdened the state with high storage and interest costs. He emphasized that without increased central support and timely extensions, the state's efforts to ensure Minimum Support Price for lakhs of farmers will face significant financial strain. DESK 12**

**HARISH: After the government denied permission for a public meeting, former Minister Harish Rao approached the High Court and subsequently visited Wanaparthy district to support farmers protesting against the Palamuru-Rangareddy project reservoirs. Accompanied by several BRS leaders, he launched a sharp attack on Revenue Minister Ponguleti Srinivas Reddy, accusing him of large-scale corruption through Raghava Constructions. Rao alleged that the Congress government is illegally handing over protected ceiling lands to private individuals and questioned why the administration is shielding firms that were previously fined for irregularities. He criticized the Minister's dismissive response to these allegations and challenged the neutrality of HYDRA, questioning its silence on government land encroachments by influential persons while it targets the poor. He concluded that the current administration is merely deceiving the public while facilitating the systematic looting of state resources and public lands. DESK 14**

ALL INDIA RADIO : HYDERABAD
REGIONAL NEWS BULLETIN 9TH APRIL, 2026
MSV:HR (Released at 17:15) 

**HEADLINES**

1. Assam, Kerala, and Puducherry Witness Massive Polling Percentages by 3 PM
2. Minister for Irrigation and Civil Supplies N. Uttam Kumar Reddy wrote a letter to Union Food Minister Prahlad Joshi, requesting an increase in the boiled rice target by 20 LMT for the 2025-26 season.
3. Nizamabad MP Dharmapuri Arvind launched a scathing attack on Congress and BRS, stating that citizens are increasingly frustrated with internal party conflicts and are viewing the BJP as the only viable alternative.
4. State Chief Secretary K. Ramakrishna Rao chaired a high-level meeting to review preparations for the upcoming Godavari Pushkaralu. He instructed officials to ensure comprehensive arrangements.

**ORDER**

ELECTION – UTTAM - PONNAM – DAMODAR – MAHESH –

**BREAK**

DHARAMAPURI – CS –– HARISH – KADIYAM – MAHABUBNAGAR –– SOLAR POWER–- OTHER ITEMS IF ANY…………